# "ఆయన చాలా సంగతులు ఉపమాన రీతిగా చెప్పెను"

## చదువుటకు నియమించినవి #12

V. రెండవ పస్కానుండి మూడవ దాని వరకు (కొనసాగింది).
   O. ఉపమానముల జాబితా[1].
      1. దాని సమయము - సందర్భము (మత్తయి 13:1-3; మార్కు 4:1, 2; లూకా 8:4).
      2. విత్తువాని ఉపమానము - దాని వివరణ (మత్తయి 13:3-23; మార్కు 4:3-25; లూకా 8:5-18).
      3. నిశబ్దపు ఎదుగుదలను గూర్చి ఉపమానం (మార్కు 4:26-29).
      4. గురుగులను గూర్చిన ఉపమానము (మత్తయి 13:24-30).
      5. ఆవగింజ, పులిపిండిని గూర్చిన ఉపమానము (మత్తయి 13:31-35; మార్కు 4:30-34).
      6. గురుగుల ఉపమాన వివరణ (మత్తయి 13:36-43).
      7. ధనము, ముత్యములను గూర్చిన ఉపమానములు (మత్తయి13:44-46).
      8. వలను గూర్చిన ఉపమానము (మత్తయి 13:47-53).

### పరిచయం

గత పాఠములో "విరామంలేని" దినాన్ని సర్వేచేయడం ఆరంభించాం. ఆ రోజు కీలక సంఘటన, యేసు సాతాను శక్తివలన దయ్యములను వెళ్లగొట్టుతున్నట్టు పరిసయ్యులు ఆయనపై నిందమోపడం, ఆ విషయంగా వచ్చిన వాద వివాదాలు, యేసు పరిచర్యను మలుపు తిప్పాయి. తత్ఫలితంగా క్రీస్తు ప్రభువు తన బోధనా విధానాన్ని మార్చారు. తన బహిరంగ ప్రకటనలో ఎక్కువ భాగం ఆయన ఉపమానాల ద్వారా చేశారు (మత్తయి 13:34, 35; మార్కు 4:33, 34). ఈ సముద్ర ప్రయాణాన్ని గూర్చి తరువాత పాఠంలో చదువుతాం. ఇందులోనైతే, ప్రభువు వారి "తొలి ఉపమానాల జాబితాపై"[2] మన దృష్టిని నిలుపుతాం.

గత పాఠం - ప్రభువు యొక్క తల్లియు ఆయన సోదరులును ఆయనను చూడ వచ్చిన సంగతితో ముగిసింది (మత్తయి 12:46-50). క్రీస్తు తాను బోధించుతూ వస్తున్న యింటిని విడిచి, తన ప్రియమైన (యిష్టమైన) స్థలాల్లో ఒక దానికి వెళ్లారు. అది గలిలయ సముద్ర తీరం (మత్తయి 13:1; మార్కు 4:1). సాధారణంగా, ప్రతిచోటునుండి జనులు ఆయన

బోధ వినడానికి వస్తారు (లూకా 8:4). జనసమూహం తీరం మీద నిలుచుండగా, మరొకసారి ఆయన పడవలోనుండి మాట్లాడ వలసివచ్చింది (మత్తయి 13:2, మార్కు 4:1).

ఆ పరిస్థితి బాగా తెలిసిందే, కాని ఆయన ప్రసంగం మాత్రం కాదు. అది కథల వరుసతో కూడి ఉంది. వాటిలోకొన్ని చిన్నవి. కొన్ని మరీచిన్నవి. “ఆయన వారిని చూచి చాలా సంగతులను ఉపమానరీతిగా చెప్పెను” (మత్తయి 13:3ఎ; మార్కు 4:2ఎని కూడా చూడు).

ప్రభువువారు గతంలో ఉపమానాలను ఉపయోగించారు. కొండ మీద ప్రసంగం యొక్క లూకా వర్ణనలో, క్రీస్తు గ్రుడ్డివానికి గ్రుడ్డివాడు త్రోవచూపుట అనే “ఉపమానాన్ని పలికారు” (లూకా 6:39) అని చెప్పబడింది. పరిసయ్యుడైన సీమోను యింట ఆయన భోజనము చేస్తుండగా, యిద్దరు ఋణస్థులు అనే ఉపమానాన్ని ఆయన పలికారు (లూకా 7:41, 42)[3] ఏడు దయ్యాలను గూర్చిన ఉదాహరణను ఉపమానంగా అనేకులు సూచిస్తారు. (లూకా 11:24-26)[4] ఈ సందర్భంలోని ప్రత్యేకత ఏమంటే - క్రీస్తు ప్రభువు బహు విస్తారముగాను ప్రత్యేకంగాను ఉపమానాలను ఉపయోగించడం. మత్తయి యిలా వ్రాశాడు: “యేసు ఈ సంగతులన్నిటిని జనసమూహములకు ఉపమానరీతిగా బోధించెను; ఉపమానములేక వారికేమియు బోధింపలేదు”[5] (మత్తయి 13:35; మార్కు 4:33, 34 చూడు). తన ఉపదేశాన్ని ఉదహరించడానికి ఉపమానాలను వాడడానికి బదులు, ఉపమానములే ఆయన బోధనా పరికరాలుగా అయ్యాయి.

ప్రభువు యొక్క మిగిలిన పరిచర్యలో అధిక ప్రాధాన్యత పొందినందున, ఉపమానాలను సామాన్యంగా చర్చింపవలసియుంటుంది. తరువాత ప్రభువువారి ఉపమానాల్లో పదో ఎన్నో “విరామంలేని ఆ దినాన” మాట్లాడినవాటిని గూర్చి క్లుప్తంగా చూద్దాం.

## ఉపమానములు: వివరణ
## (మత్తయి 13:10-17; మార్కు 4:10-13, 21-25;
## లూకా 8:9, 10, 16-18)

ఉపమానాలను ఉపయోగించిన బోధకుడు ప్రభువు ఒక్కడు మాత్రమే కాదు. పాతనిబంధన ఉపదేశకుల ధోరణిలో ఉపమానాలు ఒక భాగమై ఉండేవి (కీర్తన. 78:2;[6] యెహెజ్కేలు 17:2; 20:49; 24:3; హోషేయ 12:10). “అయినా, మానవ చరిత్రలో, ఉపమానాలను ఉపయోగించడం ప్రత్యేకించుకున్న బోధకులు క్రీస్తుఒక్కరే.”[7] ఉపమానాలు ఎప్పుడు ప్రస్తావింపబడినా, మనం తప్పకుండ ఆయనను జ్ఞాపకం చేసికొంటాం.

F. LaGard Smith యిలా వ్రాశాడు: “గొప్ప బోధకుడుగా, తన శిష్యులకు నేర్పించడంలో యేసు అనేక పద్ధతులను ఉపయోగించారు … ఆయన పద్ధతులన్నిటిలో, ఎలాగైనా, బహు ఆసక్తిని కలిగించేది, అతి ప్రత్యేకమైన పద్ధతి ఉపమానాల వాడుక.”[8] “యేసు ఉపమానాలలోని సాహిత్యశోభ సాటిలేనిది: అవి ఉన్నతమైన సాహిత్య కళకు నిదర్శనాలు. ‘అవి సరళత, గాంభీర్యము, భావోద్వేగము, ఆత్మనిగూఢత్వము’ మున్నగు గుణాలను కలిగి ఉన్నాయి.”[9] అని H. I. Hester అన్నాడు.

**ఉపమానములు: ఏమి?**

"ఉపమానము" అనేది parable అనే గ్రీకు పదం నుండి వచ్చింది. అది "ప్రక్కన" అనే అర్థమిస్తుంది. para అనే నామవాచక రూపము ballo "విసరివేయు" అని అర్థమిచ్చే పదంతో చేరుతుంది. అక్షరార్థంగా "ప్రక్కన పడవేసినది" అని అర్థం. "సమాంతరము" అనే పదంతో దీనికి సంబంధముంది. దీనిని రెండు సమాంతర రేఖలను గీయుటవలన ఉదహరింపవచ్చు.

ఉపమానంలో, ఒక ప్రతిపాదన లేక (పలుకబడిన) ఒక కథ ఆత్మసంబంధమైన సత్యము "ప్రక్కన విసరివేయబడింది." ఆ ప్రతిపాదన లేక కథ బహు సరళంగా లేక సులభంగా ఉంటుంది. అయితే దాని ఉద్దేశము ఒక ముఖ్యమైన గంభీరమైన సత్యాన్ని ఉపదేశించడమై యుంది. ఈ సమాంతరత ఈ క్రింది విధంగా ఉదహరింపవచ్చు.

పలుకబడిన ప్రతిపాదన లేక కథ

పలుకబడని ఆత్మసంబంధమైన సత్యము

ప్రసంగ శాస్త్రాల్లోని కొన్ని పుస్తకాలలో,[10] "పొడిగింపబడిన పోలిక" అని ఉపమానము నిర్వచింపబడింది.[11] ఉపమానమనేది పోలికయైయుంది. దీన్ని సాధారణంగా, "వలె" లేక "పోలి" పదాలతో సూచింపబడుతుంది. "నక్కవంటి జిత్తులమారి," "గులాబివంటి ఎరుపు." కొన్ని ఉపమానాలు ఈ నిర్వచనానికి సరిపోతాయి. కాని క్రొత్త నిబంధనలో ఈలాటి హద్దులతో ఆ పదప్రయోగం జరుగలేదు. కొన్ని ఉపమానాలు "వలె", "పోలి" లేక ఆలాటి మరియొక దానితో పరిచయం చేయబడ్డాయి. (మత్తయి 13:31, 33, 44, 45). కాని అన్నీ ఆలాటివే కాదు (మత్తయి 13:3; లూకా 7:41, 42లను చూడు). పైగా, కొన్నిసార్లు ఉపమానాలు ''పొడిగింపబడలేదు'', సరిగదా అవి బహు క్లుప్తీకరించబడ్డాయి (లూకా 6:39).

పరలోక భావముగల "భూసంబంధమైన కథయని" కూడా ఉపమానం పిలువ బడుతుంది. మంచి సమరయుడు వంటి ఉపమానాలు దీనికి సరిపోయినవిగా ఉన్నాయి (లూకా 10:30-37). తప్పిపోయిన కుమారుడు అనేది దీనికి సంబంధించినదే (లూకా 15:11-32). కథలుగా కొన్ని ఉపమానాలను వర్గీకరించడం కష్టం (లూకా 6:39; 8:16లను చూడు).

క్రీస్తు ఉపమానాలలోగల భిన్న జాబితాలను గమనిస్తే, అవి ఉపమానాలుగాను,

రూపకాలుగాను, దృష్టాంతాలుగాను, పోలికగల భాషా విభాగాలుగాను కన్పిస్తాయి. కొన్నిసార్లు ఉపమానాలను ఉదాహరణలని సాధారణంగా పిలుస్తాం.[12] లూకా 4:23లో ఒక సామెతను ప్రభువు ఉపమానమని పిలిచారు.[13] గనుక, బాగుగా ఎరిగిన పరిస్థితికిని, బాగుగా ఎరుకలేని ఆత్మసంబంధమైన సత్యానికిని మధ్యగల పోలికను క్రొత్త నిబంధన ఉపమానంగా ఆలోచింపవచ్చు.[14] మొదటిది సాధారణంగా చెప్పబడింది. రెండవది సాధారణంగా చెప్పబడనిది, కాని చూచింపబడుతుంది.

**ఉపమానాలు ఎందుకు?**

ఈ సందర్భంలో బహు విస్తారంగా ప్రభువు ఉపమానాలను ఉపయోగించినందుకు ఆయన శిష్యులు ఆశ్చర్యపడ్డారు. ఆయన ముగించిన తరువాత శిష్యులు ఆయన యొద్దకు ఏకాంతముగా వచ్చి, "నీవు ఉపమానరీతిగా ఎందుకు వారితో మాటలాడుచున్నావని" ఆయననడిగారు (13:10).

మొదటిగా, విషయం తెలిసికొనవలెనన్న మనస్సుగలవారికి సత్యాన్ని బయలు పరచడానికి ఆయన ఉపమానాలను వినియోగించారు. నిజానికి, ఉపమానముల ఉద్దేశాన్ని మనం ఆలోచించినప్పుడు, వాటి సదుపయోగాన్ని మొదట గ్రహిద్దాం:

- ఉపమానాలు మన దృష్టిని ఆకర్షిస్తాయి. దాదాపు ప్రతి ఒక్కరు కథ వినడానికి యిష్టపడతారు.
- ఉపమానాలు మన ఆలోచనను ప్రోత్సహిస్తాయి: "దీని అర్థమేమి?" అని అడిగేలా అవి మనలను చేస్తాయి
- ఉపమానాలు మన గ్రహణశక్తిని అధికం చేస్తాయి: అగోచరమైన సూత్రాలను అవి ఉదహరిస్తాయి
- ఉపమానాలు విషయాన్ని గుర్తించేలా చేస్తాయి: వాటిని జ్ఞాపకముంచుకొనడం సులభం.

ఉపమానాలు మన గ్రహింపుకు సహాయపడి, ఆత్మసంబంధమైన భావాలను స్వీకరిస్తాయి. అవి క్రీస్తు ప్రభువువారి శిష్యులకు సహాయపడ్డాయనేది నిస్సందేహం. "తన ధననిధిలో నుండి క్రొత్త పదార్థములను పాత పదార్థములను వెలుపలికి తెచ్చు ఇంటి యజమానుని పోలి" యన్నట్టు జ్ఞానముగల ఉపదేశకుని ప్రభువు పోల్చారు (మత్తయి 13:52). ఉపమానాలు పాత సంగతులను క్రొత్త విధానంలో బోధిస్తాయి.

రెండవది, మూయబడిన హృదయాలకు సత్యము మరుగుగా ఉండునట్టు ఆయన ఉపమానాలను ఉపయోగించారు. ఆయన ఉపమానాలతో ఎందుకు బోధిస్తున్నారో అతని శిష్యులు అడిగినప్పుడు, మేలైన వైపునుండిగాక, వ్యతిరేకమైన వైపును ఆయన వారికి చూపించారు. "– వారు చూచు చుండియు చూడరు, వినుచుండియు వినకయు గ్రహింపకయు నున్నారు. ఇందు నిమిత్తము నేను ఉపమాన రీతిగా వారికి బోధించు చున్నాను" అని ఆయన అన్నారు (మత్తయి 13:13). ఆయన యెషయానుండి యిలా

కోట్ చేశారు: "ఈ ప్రజలు కన్నులార చూచి, చెవులారా విని, హృదయముతో గ్రహించి మనస్సు తిప్పుకొని నా వలన స్వస్థత పొందకుండునట్లు వారి హృదయము కొవ్వినది, వారి చెవులు వినుటకు మందములైనవి, ..." (యెషయా 6:10 చూడు; మత్తయి 13:15).

నీవీ మాటలు చదువుచుండగా, సందర్భాన్ని మనస్సులో ఉంచుకుంటే: బయెల్జెబూలువలన ప్రభువు దయ్యాలను వెళ్లగొట్టుతున్నట్టు ఆయన పై నేరం మోపడాన్ని బట్టి బాగుచేయబడనంత కఠినంగా వారి మనస్సు మారిపోయినట్టు పరిసయ్యులు ప్రదర్శించారు. సత్యాన్ని నేర్చుకుందామన్న దృష్టితోగాక, వారాయనయందు తప్పులు కనిపెట్టాలన్న దృష్టితోనే వారు ప్రభువువారి మాటలను ఆలకించినట్టున్నారు. ఈలాటి వ్యతిరేకమైన వాతావరణంలో, ఆయన కథలు చెప్పనారంభించారు – నేర్చుకొనడానికి యిష్టపడని వారికి అవి అవివేకంగా ఉన్నట్టు తోచాయి, కాని వాటి భావాన్ని గ్రహించడానికి యిష్టపడి దానికై సమయాన్ని వెచ్చించిన వారికి ఆ కథలు వికాసాన్ని కలిగించాయి. (మత్తయి 13:16, 17).

ఈ విధంగా కఠిన హృదయుల నుండి యథార్థ హృదయులను ఉపమానాలు వేరుచేశాయి. ఒక విధంగా, అవి గుప్తమైన మనస్సు కలవారికి తీర్పును తెలుపుతాయి.

**ఉపమానాలు: ఎలాగు?**

క్రీస్తు ఉపదేశించు పరిచర్యను గూర్చి మనం చదవడంలో ఉపమానాలు బహుగొప్ప పాత్రను వహిస్తున్నందున, వాటిని ఎలా వ్యాఖ్యానించాలనే దాన్ని గూర్చి కొన్ని సంగతులు చెప్పవలసియుంటుంది.

బైబిలు ప్రత్యాయాలను వ్యాఖ్యానించడంలో లేక భావార్థం చెప్పడంలో అనుసరించవలసిన పద్ధతుల్లో మూడు విషయాలున్నాయి, (1) అలంకారాన్ని అర్థం చేసికో; (2) బైబిలు సత్యంతో దాని సంబంధాన్ని తీర్మానించు; (3) ఆ రెండింటికి సమానంగా ఉన్నవేవో గమనించు. ఉపమానాలను స్టడీ చేయడంలో ఈ విధానాలను అనుసరించు: (1) ప్రభువు చెప్పిన కథ లేక ప్రతిపాదన వెనుక ఉన్నపూర్వ చరిత్రను గూర్చి నీవు ఎంతగా తెలుసుకో గలిగినంతవరకూ తెలుసుకో. ఉన్న పరిస్థితి ఆయన బోధిస్తుండగా మొదట విన్నవారికి అర్థమై యుండవచ్చు. కాని వాటిలో కొన్ని విషయాలు మనకు పరిచయం లేక ఉండవచ్చు. (2) బోధించిన ప్రాథమిక సత్యాన్ని నిర్ణయించ ప్రయత్నించు. కొన్ని సందర్భాల్లో ప్రభువే ఉపమానాన్ని సవివరంగా విశదపరిచారు (మత్తయి 13:18-23, 36-43). కొన్ని సార్లు వర్తింపుతో ఆయన ఉపమానాన్ని వెంటాడారు (లూకా 7:42బి-47; 10:29, 36, 37; 12:40). సందర్భమే తరచుగా ఉపమాన సందేశానికి దారి చూపుతుంది (లూకా 15:1-3; 18:1). కొన్ని సార్లయితే, క్రీస్తు రాజ్య సత్యాలను గూర్చిన సాధరణమైన విషయ పరిజ్ఞానమే సహాయపడుతుంది. (3) చివరిగా, ఉపమానాన్నీ సత్యాన్నీ ప్రక్కప్రక్కననే ఉంచి చూస్తే, ప్రాథమిక సత్యం మీద ఉపమానం ఎట్టి వెలుగును ప్రసరిస్తుందో తెలుస్తుంది.

మూడవ మెట్టుకు సంబంధించి, ఒక ప్రధానమైన సత్యము ప్రతి ఉపమానంలో

నొక్కి చెప్పబడిందని గ్రహించవలసిందే. దీనికి మినహాయింపులున్నాయి (ఈ పాఠంలోనే తరువాత రెండింటిని పరిశీలించుదాం). అయితే మితిమించి ఉపమానాన్ని వ్యాఖ్యానించ కుండా ప్రతి వివరానికి ఏదో ఒక అర్థము చెప్పకుండా ప్రయత్నించాలి.[15] ఉదాహరణకు, పొలములో దాచబడిన ధనమును గూర్చి చదువవలసిన లేఖన భాగంలో చేర్చబడింది. (మత్తయి 13:44). ఆ ఉపమానంలోని పాయింటు రాజ్యము విలువైనదని మాత్రమే. అంతేగాని అతని కార్యాలను మనం అనుకరించాలని మాత్రం కాదు. గతంలో, యిద్దరు ఋణస్థులను గూర్చిన ఉపమానంలో, దేవుడు ఇతిమిత్థం లేని ఋణదాతలా గుర్తింపబడ రాదని నొక్కి చెప్పారు. మనం చదువబోయే లేఖనాల్లో యింకా రెండు ఉదాహరణలను ఆలోచించు. ప్రతి వివరము సరిగా సరిపోవాలనే మనం ప్రయత్నించి నట్టయితే, లూకా 12:39, 40లోని ప్రభువు మాటలు ఆయన దొంగ అని సూచిస్తాయి, లూకా 18:1–6లోని ఉపమానం దేవుని అన్యాయస్థుడైన న్యాయాధిపతిగా చిత్రిస్తాయి.

ఉపమానాలను వ్యాఖ్యానించడంలో మరికొన్ని సాధారణమైన సూత్రాలను గ్రహించాలి. (1) ఉపమానాల్లో ఎక్కువ భాగం రాజ్యసంబంధమైన ఉపమానాలు (మత్తయి 13:24, 31, 33, 44, 45, 47లను చూడు). వాటి ఉద్దేశం రాజ్యాన్ని గూర్చిన ఒక విశేషాన్ని తెలియజేయడమైయుంది–సంఘ రాజ్యంలోని ప్రజలు ఎలా మసలుకోవాలనే విషయం కూడా అందులో చేర్చబడింది.[16] (2) రెండు ఉపమానాలకు ఒకే రకమైన వివరాలు ఉన్నట్టయితే, ఆ రెండు ఉపమానాలలో ఒకే విధమైన భావం ఉండనవసరం లేదు. ఉదాహరణకు, విత్తువాని గూర్చిన ఉపమానంలో, "విత్తనము దేవుని వాక్యము" (లూకా 8:11). అదే సమయంలో, గురుగులకు సంబంధించిన ఉపమానంలో, విత్తనాలు "రాజ్యసంబంధులు లేక రాజ్యపు కుమారులు" (మత్తయి 13:38). (3) ఉపమానాలు భాషా చమత్కారయుతమైన నూతన సత్యాన్ని బయలుపరచడానికి బదులు అది ప్రాథమికంగా సత్యాన్ని ఉదహరించేవై యుంటాయి. అందువలన, "కేవలం ఒక్క ఉపమానాన్ని వ్యాఖ్యానించి దానితో మతసంబంధమైన సిద్ధాంతాన్ని నిరూపించడానికి వెనుకంజ వేయాలి."[17]

ఉపమానాలకు యిది తగినంత పూర్వ చరిత్రయైయుంది. ఆ "విరామం లేని దినాన" ప్రభువు పలికిన ఉపమానాల వైపు చూద్దాం.

## ఉపమానాలు: ఉదాహరణలు

## (మత్తయి 13:3-9, 18-33, 36-50;

## మార్కు 4:3-9, 14-20, 26-32; లూకా 8:5-8, 11-15)

ఆ దినాన పలికిన ఉపమానాలన్నీ దాఖలు చేయబడ్డవో లేదో మనకు తెలియదు (మార్కు 4:2), కాని మత్తయి కనీసం తొమ్మిదింటిని రిపోర్టు చేశాడు. మత్తయిలాటివే మార్కు కొన్ని దాఖలు చేశాడు మరియు మత్తయి దాఖలుచేయని ఒకదాన్ని మార్కు వ్రాశాడు. వీటిలో విత్తువాని గూర్చిన ఉపమానం మాత్రమే లూకా దాఖలు చేశాడు.

**విత్తువానిని గూర్చిన ఉపమానం (మత్తయి 13:3-9, 18-23; మార్కు 4:3-9, 14-20; లూకా 8:5-8, 11-15)**

విత్తువాని గూర్చిన ఉపమానం మూడు సినాప్టిక్ సువార్తలలో దాని ప్రాముఖ్యతను బట్టి దాఖలు చేయబడింది. ఆ ఉపమానం వారికి అర్థం కాకపోయినట్టయితే, ఉపమానాల్లో యిక ఏదియు అర్థం కాదని ప్రభువు తన శిష్యులకు సూచించారు (మార్కు 4:13). అది తక్కిన ఉపమానాలన్నిటికి జవాబుగలదైయుంది.[18] ఉపమానాలెందుకు అవసరమో గ్రహించడానికి ఇవి తోడ్పడతాయి. అనేకులు కాకపోయినా, ప్రభువు మాటలు వినవచ్చిన ఎక్కువ మంది కఠినమైన, గాఢత్వము లేని, లేక విభాగింపబడిన హృదయముగలవారై యుండిరి. ఈ ప్రత్యేకమైన ఉపమానం, సాధారణంగా ఉపమానాలను అర్థం చేసికొనే అవకాశం కలిగిస్తుంది. దీనికి భావార్థం చెప్ప నేర్చుకొనడం తక్కిన ఉపమానాలకు భావార్థం చెప్పగలగడమై యుంటుంది. రాబోయే పాఠంలో విత్తువాని గూర్చిన ఉపమానం వివరంగా చదువుదాం. అయితే అది ఎంత ముఖ్యమైనదంటే, ప్రస్తుతానికి కొంత వ్యాఖ్యానం చేయవలసియుంటుంది.

సముద్ర తీరాన ప్రభువు తన ఉపదేశాన్ని ఆరంభించి – త్రోవ ప్రక్కన[19] నేల, రాతినేల, ముండ్ల నేల, మంచి నేల[20] అనే నాలుగు రకాలైన నేలలను సూచించారు. ఆయన ముగించినతోడనే,[21] వారు ఏకాంతంగా ఉన్నప్పుడు వచ్చినతోడనే, ఆ ఉపమాన భావమేమిటో తెలుపుమని శిష్యులు ఆయన నడిగారు (మార్కు 4:10; లూకా 8:9).[22] వాక్యాన్ని అంగీకరించడంలో ప్రతిహృదయం ఎలా స్పందిస్తుందో – హృదయ స్థితినిబట్టి ప్రతి నేల సూచింపబడింది. ఆత్మసంబంధంగా ఫలభరితములగు జీవితాలను జీవించాలంటే "మంచి నిష్కపటమైన హృదయాలు మాత్రమే" కావలసియుంటుంది (లూకా 8:15).

అనుదినము, ఆ నాలుగు రకములైన హృదయాలుగలవారిచే ప్రభువు చుట్టబడి యుంటారు. కఠిన హృదయులగు పరిసయ్యులు ఆయనను ఎలా చిక్కించుకోవాలో ప్రయత్నిస్తున్నారు. క్రీస్తు పరిచర్యయందును, అద్భుతములయందును లోతులేని మనస్సుగల జనసమూహాలు ఉల్లసించుచున్నారు, కాని ఆయన పనిలోని నిజ స్వభావాన్ని వారు గ్రహించిన వారు కారు. యూదాను పోలిన – ధనాపేక్షతో సతమతమౌతున్నవారు – విభాగింపబడిన హృదయంగలవారు కూడా ఉన్నారు. (యోహాను 12:6 చూడు). మంచి యథార్థ హృదయం గలవారు కూడా కొద్దిమంది ఉన్నారు. ఆయన ప్రయాసలను యోగ్యమైనవిగా చేశారు.

యూదా మతనాయకులచేత ఆయన ఎందుకు నిరాకరింపబడ్డారో ఈ ఉపమానం ఆయన శిష్యులకు ప్రాక్టికల్‌గా పనికి వచ్చింది. వారు తమ పరిచర్యను స్వయంగా ఆరంభించినప్పుడు, రాబోయే దినాల్లో వారికి అది ప్రయోజనకారిగా ఉంటుంది. సువార్తను కొందరు ఎందుకు అంగీకరిస్తారో ఎందుకు నిరాకరిస్తారో కూడా యిది వివరించుతూ ఉంటుంది. వాక్యాన్ని నేడు ప్రకటించే, ఉపదేశించే వారికి కూడా ఈ సందేశం ముఖ్యంగా అవసరమైయుంటుంది.

## నిశ్శబ్దపు ఎదుగుదలను గూర్చిన ఉపమానం (మార్కు 4:26-29)

మార్కు ప్రకారం, విత్తువాని గూర్చిన ఉపమానం చెప్పిన తక్షణమే, కోత కాలంవరకు తనంతటతానే ఎదుగుతున్న విత్తనమును గూర్చి ఆయన తెలియజేశారు[23] సాగుచేయనవసరం లేకుండానే[24] చెప్పబడిన కథ అది. గత ఉపమానం వలెనే, నేల మానవ హృదయమనీ, విత్తనం సువార్తయనీ మనం దాదాపుగా అనుకోవలసియుంటుంది. తన శిష్యులను ప్రోత్సహించడానికి ఆ ఉపమానం చెప్పబడియుండవచ్చు:

- మనం ఎరిగినా ఎరుగకున్నా, శ్రోతల హృదయాల్లో సువార్త దాని ప్రభావం కలిగియుంటుంది.
- విత్తనం మొలకెత్తి ఎదగడానికి సహాయ పడుతుంది, గనుక మనం ఓర్పుగా ఉండాలి.
- విత్తే పనిలో మనం నమ్మకంగా ఉన్నట్టయితే, చివరకు దేవుడు వృద్ధిని ప్రసాదిస్తారు (1 కొరింథీ. 3:6).

47 సంవత్సరాల క్రిందట, J. W. Roberts క్రింద నేను క్రీస్తు జీవితం చదువు తుండగా, Gospel Advocate సంపాదకుడు ప్రభువు సంఘం లేని స్థలంలో సువార్త కూటాలు నడిపిన సంగతిని గూర్చి చెప్పాడు. మూడు వారాలు ఆ సువార్తికుడు కృషి చేశాడట, ప్రతి ప్రసంగంలోను తన హృదయాన్ని కుమ్మరించుతూ, అనేకుల విధేయతకొరకు కనిపెట్టాడట. అంతంలో ఒకే ఒక బాప్తిస్మం జరిగింది: అది కూడా ఒక నవయువతి. నిరాశపడకుండ ఉండడానికి ఆ సువార్తికుడు తంటాలుపడ్డాడట. అయినా, ఆ భీజం నెమ్మదిగాను నిశ్శబ్దంగాను, నిశ్చయంగాను ఎదిగిందట. ఆ నవ యువతి ఎదిగి, వివాహితురాలై, ఆరుగురు కుమారులను కన్నదట – వారందరు సువార్తికులయ్యారట. "అలయక మేలుచేసితిమని తగిన కాలమందు పంటకోతుము" (గలతీ. 6:9; ప్రసంగి 11:6) గనుక మనము నిరాశపడకయుందాం.

## గురుగులను గూర్చిన ఉపమానం (మత్తయి 13:24-30, 36-43)

విత్తనాలు ఎదగడాన్ని గూర్చి ప్రభువు మరొక ఉపమానాన్ని తెలియజేశారు. గోధుమలు చల్లిన కొద్ది కాలానికే శత్రువు ఆ పొలంలో గురుగులు చల్లాడు. గురుగులు గోధుమ మొక్కను పోలియుంటుంది, అందులో ప్రత్యేకించి ఎదిగే ఆరంభ దినాల్లో[25] నాశనకరమగు ఆ పనిని కనిపెట్టినప్పుడు, సేవకులు యజమానుని యొద్దకు వచ్చి, గురుగులను పెరికి వేయవచ్చా అని అడిగారు. ఆ సమయంలో, లేతమొక్కల వేళ్లుపెన వేయబడి యుండవచ్చు. అందువలన, "– వద్దు; గురుగులను పెరుకుచుండగా, వాటితో కూడ ఒకవేళ గోధుమలను పెల్లగింతురు" (మత్తయి 13:29). కోతకాలమువరకు వాటిని యెదుగనియ్యుడి, ఆ సమయంలో కోరుకొనిన పంటనుండి కోరనిపంట విభాగింప బడుతుందని తెలిపారు (30 వ.).

ఆ ఉపమానాన్ని వివరించుడని శిష్యులు ప్రభువును అడిగారు (36 వ.). శత్రువు అపవాది. పంట యుగ సమాప్తి (39 వ.). చివరి దిన తీర్పును గూర్చి, ఈ వరుసలో రెండు ఉపమానాలున్నాయి, యిది వాటిలో ఒకటి.[26] 39 నుండి 43 వచనాలవరకు రెండవ రాకడ, తీర్పు అనే రెండింటిని గూర్చి స్పష్టంగా చిత్రించబడింది.

సంఘ క్రమశిక్షణకు కొందరు ఈ ఉపమానాన్ని వర్తింపజేయ ప్రయత్నించారు, అంటే, మన ఆరాధన నుండి దుష్టులైన పనివారిని వేరుచేయడానికి ఏ కృషియు చేయకూడదని యిది బోధిస్తున్నట్టు వారంటారు. ఆలాటి వ్యాఖ్యానం ప్రభువును సందిగ్ధంలో పడవేసినట్టౌతుంది (మత్తయి 18:15–18; 1 కొరింథీ. 5:4, 5, 11, 13బిలను చూడు). J. W. మెగార్వే యిలా వ్రాశాడు: “ఈ ఉపమానము దాని వివరణ, కొన్నిసార్లు, సంఘ క్రమశిక్షణకు విరోధాన్ని ప్రతిపాదిస్తుంది. అయితే వాటిని అలా ఉపయోగించడం దోషమై ఉంటుంది. పొలము సంఘము కాదు కాని లోకం, దుష్టులైన మనుష్యులను తొలిగించడానికి ప్రయత్నించవద్దని మనకు బోధిస్తుంది.”[27] John Carter ఏకీభవించాడు: “రాజ్య సంబంధులును, దుష్టుని సంబంధులును యుగాంతం వరకు కలిసి జీవించ వలసిందే. అక్రమంగా నడుచుకునేవారి సభ్యత్వాన్ని, అవిశ్వాసం ప్రకటించుకునే వారిని[28] ఉంచుకోవాలనే ఉత్తరువు యిది కాదు.”

విందుకు అనేక మంది అంగీకరించబడలేదన్న సంగతిని శిష్యులు గ్రహించునట్లు ఈ ఉపమానం యివ్వబడింది: వారి శత్రువైన అపవాది పని చేస్తున్నాడు. వారి పని దీర్ఘకాలికమైనదనే తేటైన దృశ్యాన్ని అది తెలుపడానికి ఇవ్వబడి ఉండవచ్చు.

### ఆవగింజ, పులిపిండిని గూర్చిన ఉపమానాలు (మత్తయి 13:31–33; మార్కు 4:30–32)[29]

రికార్డుకు సంబంధించినంతమట్టుకు, ఆ రోజు ఉపయోగించిన మిగిలిన ఉపమానాలు చాలా చిన్నవి. మరియు అవి వివరణ లేకుండగనే యివ్వబడ్డాయి. వీటిలో మొదటిది విత్తనం ఎదుగుదలను కొనసాగించేదైయుంది. అది ఆవగింజను గూర్చిన ఉపమానం. ఇక్కడ విత్తనము యొక్క పరిమాణము దానికి ఫలితంగా వచ్చే చెట్టుతో పోల్చబడింది: ఆవగింజ చిన్నదే.[30] అది పెద్దచెట్టును పుట్టిస్తుంది.[31] ఇది తన శిష్యులను ప్రోత్సహించడానికి పలికిందై ఉండవచ్చు. క్రీస్తు ఉద్యమం చిన్న ఎత్తున ప్రారంభించబడినా, విత్తు తమ పనికి నమ్మకంగా వారు సమర్పించుకున్న వారైయుంటే, వారి కలలన్నిటిని మించి అది ఎంతో విజయవంతంగా వ్యాపిస్తుంది. ఈ ఉపమానంలోని సత్యాన్ని నేడు ఆఫ్రికాలోను, ఇండియాలోను చూడవచ్చు.

తరువాత ఉపమానంలో (పులిపిండిని గూర్చిన ఉపమానం) వ్యవసాయదారుడు తన పొలమును విత్తుటలోనుండి ఒక స్త్రీ తన యింట రొట్టె చేసికొనే దానివైపుకు దృశ్యం మళ్లించబడింది. ముందుగా పిండిలో ఉంచే పులిపిండిని గూర్చి కొంత వివరణ అవసరం కావచ్చు.[32] స్త్రీలు రొట్టె చేసేటప్పుడు చిన్నపిండి ముద్దను తీసి వేడిగా ఉండే స్థలంలో ఉంచుతారు. రెండవసారి రొట్టె చేయబోయేటప్పుడు, ఆ చిన్న ముద్దను పెద్దపిండి

పాత్రలో ఉంచుతారు. ఆ పులిపిండి ముద్దనంతటిని పొంగేలా చేస్తుంది. దానిలో నుండి ఒక చిన్న ముద్దను తీసి తరువాత రోజుకు ఉంచుతారు. కాలం జరిగేకొలది, కొద్ది పులిపిండి వందలు, వేల, రొట్టెలను పొంగజేస్తుంది.

చెప్పిన విధానం విభిన్నమైనా, పులిపిండి ఉపమానంలోని సందేశము యిది ఒకటిగానే గోచరిస్తుంది: వాక్యము విస్తరించి, ఎదుగుటకు శక్తి అందులోనే కలిగి ఉంది.[33] వాక్యాన్ని వ్యాపింపజేయ ప్రయత్నించేవారిని ఈ సత్యము ప్రోత్సహిస్తుంది. ట్రూత్ ఫర్ టుడేలో పనిచేసే వారికి యిది ప్రత్యేక ప్రాముఖ్యతనిస్తుంది.

### దాచబడిన ధనము, మంచి ముత్యమును గూర్చిన ఉపమానాలు (మత్తయి 13:44-46)

మత్తయి 13లోని మిగిలిన ఉపమానాలు శిష్యులతో ప్రత్యేకంగా మాటలాడినవై యుండవచ్చు (36 వ.). వీటిలో మొదటిది మిగిలిన వాటితో కలసి వెళ్తుంది: ఈ రెండును ఏదో ఒక గొప్ప దానిని వెదకుతున్న మనుష్యులను గూర్చినదై ఉంది. మొదటిది, తటాలున భూమియందు కనబడిన ధనానికి సంబంధించింది (44 వ.). రెండవది చాలా కాలంగా వెదకుతున్న ముత్యానికి సంబంధించింది (45, 46 వ.).[34] ప్రతి ఒక్క దానిలోను, తాను కనుగొన్న దాని విలువను తెలుసుకుని, దాని సంపాదించుకొనడానికి తగిన మూల్యమును చెల్లింప సిద్ధపడినవానిని సూచిస్తున్నాయి. ఈ ఉపమానాల్లో నుండి అనేక పాఠాలు మనం నేర్చుకోవచ్చు.[35] అయితే వాటి ఉద్దేశాల్లో ఒకటి, తన శిష్యులను ప్రోత్సహించుటకనేది నిశ్చయం. ఏలాటి త్యాగం చేసినా అది చేయదగినదే అనే విషయం వారి యెదుట ఉంది.

### వలకు సంబంధించిన ఉపమానం (మత్తయి 13:47-50)

ఈ ఉపమానాల వరుస గలిలయ సముద్రంలో మంచి చెడ్డ చేపలను పట్టిన వలకు సంబంధించిన కథతో ముగిసింది. మంచి చెడ్డ అనే మాట యూదుడు వినగానే పవిత్రమైనవి, అపవిత్రమైనవని ఆలోచింపవచ్చు. పొలుసు గల చేపలను మాత్రమే తినడానికి ధర్మశాస్త్రం అనుమతిస్తుంది (లేవీ. 11:9-12). విసరిన వల పవిత్రములు అపవిత్రములైన వాటిని పట్టునదైనందున, ఏది తినదగినదో ఏది తిన తగనిదో చేపలవాడు వేరు చేయవలసి యుంటుంది. ఈ వేరుచేసే విధానాన్ని ప్రభువైన యేసు చివరి తీర్పుతో పోల్చారు. ఈ భావంలో, ఈ ఉపమానము గురుగుల ఉపమానము వంటిదైయుంది. శిష్యులకు అధికమైన పాఠం ఉండవచ్చు. "నేను మిమ్మును మనుష్యులను పట్టుజాలరులనుగా చేతునని వారితో" ఆయన అన్నారు గదా? (మత్తయి 4:19). ఇప్పుడు, ఉపదేశము అనే వారి వలలో "పడే" వారి విషయమై ఆశ్చర్యపడవద్దని అయన వారితో అంటున్నారేమో.

## ముగింపు

ఆ దినమున ప్రభువైన యేసు కనీసం రెండు ఉదాహరణలను ఉపయోగించారు.

అవి సాధారణంగా ఉపమానాల లెక్కలో జమకట్టబడ్డాయి: దీపస్తంభం మీదనున్న దీపము (మార్కు 4:21, 22; లూకా 8:16, 17) మరియు ఒక మనుష్యుని ధన నిధిలోనుండి క్రొత్తవాటిని పాతవాటిని వెలుపలికి తెచ్చు ఉదాహరణ (మత్తయి 13:52). ఏది యెలాగున్నా, మనం ఈ పాఠాన్ని ఒక ముగింపుకు తేవలసియుంది. తరువాత పాఠంలో, గలిలయ సముద్రాన్ని దాటి ప్రయాణం, ఆ ప్రయాణంలో ఉన్న సాహస కార్యాలను మనం చదువుతూ ఉండగా, "విరామములేని ఈ దినాన్ని" గూర్చి రివ్యూను మనం ముగించుదాం.

ప్రభువు ఈ ఉపమానాలు చెప్పి ముగించిన తరువాత, వారి జవాబు నాకు నవ్వు పుట్టిస్తుంది. "వీటన్నిటిని మీరు గ్రహించితిరా?" అని ఆయన వారినడుగగా, "గ్రహించితిమనిరి" (మత్తయి 13:51). వారు కొంతవరకు గ్రహించారు. అయితే వారి గ్రహింపు పరిమితియైనదని తరువాత జరిగిన సంఘటనలు సూచిస్తాయి. ఈ పాఠం నుండి నీవు నేను లబ్ది పొందియున్నట్టయితే, – ప్రభువు పలుకుల్లో నుండి రెండు విషయాలను మనం బహుగా గమనించవలసి యుంటుంది: "– మీరేమి వినుచున్నారో జాగ్రత్తగా చూచుకొనుడి" (లూకా 8:18). "– వినుటకు చెవులుగలవాడు వినునుగాక" (మార్కు 4:9, 23 వచనాలను చూడు).

---

సూచనలు

[1]"యజమానుని కలిసికో" అనే సంచికను గలవారు వాటిలోని వ్యత్యాసాన్ని గమనింపవచ్చు. "విరామంలేని దినం" అనే దాన్ని ఒక చోట సమకూర్చడానికి ఈ మార్పు చేయబడింది. విడిచిపెట్టబడిన సంగతులు తరువాత సంచికలో వస్తాయి. [2]ఉపమానాలలో "మూడు ముఖ్యమైన గుంపులున్నాయి." రెండవ గుంపు లూకా 15:1–16:31 వరకు. మూడవ గుంపు మత్తయి 21:23–22:14 వరకు. లూకా, మార్కుల్లోని లేఖన భాగాలను వాటితో పోల్చి చూడు. [3]ఉపమానమని అది చెప్పబడకపోయినా, ఇద్దరు ఋణస్థులనేది ఉపమానంగా అనేకులు అంగీకరిస్తారు. [4]ప్రభువుచే ఉపయోగించబడిన ఉదాహరణలను కూడా ఉపమానాలుగా చెప్పవచ్చు. ఉదాహరణకు, మత్తయి 11:16–19ను ఉపమానంగా చేర్చవచ్చు. [5]"ఉపమానము లేకుండ ఆయన వారికి బోధించలేదు" అనేది ప్రాథమిక విషయం. గలిలయ సముద్ర తీరాన ఆయన ఈ సమయంలో బోధించిన దానినే యిక్కడ సూచించడమైనది. ఆ వెంటవచ్చిన రాత్రి, తనతో కలిసివచ్చిన జనసమూహాలతో ఉపమానాలు కాకుండ వేరే పద్ధతులను ఉపయోగించి ఆయన బోధించారు. అయినప్పటికి, ఆ సమయం నుండి, ఆయన బోధలో ఉపమానాలు అధికమైన పాత్రను వహించాయి. [6]మన మూల వాక్యములో (మత్తయి 13:35), కీర్తన. 78:2 కోట్ చేయబడింది. కీర్తన లేఖకుడైన ఆసాపు మాదిరిగా పలికిన దానిని తరువాత ప్రభువువారు పలికారు. [7]J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or A Harmony of the Four Gospels* (Cincinnati: Standard Publishing Co., 1914), 338. [8]F. LaGard Smith, *The Narrated Bible in Chronological Order* (Eugene, Oreg.: Harvest House Publishers, 1984), 1394. [9]H. I. Hester, *The Heart of the New Testament* (Liberty, Mo.: Quality Press, 1963), 147. Hester quoted William Sanday (1843-1920), an English preacher, author, and professor at Cambridge. [10]"Hermeneutics" refers to the study of how to interpret the Scriptures అనేది [లేఖనాల] వ్యాఖ్యాన శాస్త్రం.

[11]దృష్టాంతము అనేది రూపకాలంకారపు పోడిగింపైయుంది. రూపకాలంకారమనేది "వలె" లేక "వంటి" అనే పదాలు ఉపయోగింపని పోలిక లేక పోల్చి చూడడమై యుంటుంది. [12]క్రొత్త నిబంధనలో "ఉపమానము" అనే ప్రయోగం విపులంగా ఉండటంవల్ల, ప్రభువు యొక్క ఉపమానాల్లో సంపూర్ణంగా ఏకీభవించే రెండు జాబితాలను కనుగొనడం కష్టం. [13]ఇంగ్లీషులో "సామెత" అని ఉంది. గ్రీకులోనైతే Parable అని ఉంది. [14]ఆనాటి మనుష్యుల జీవన విధానానికి

సంబంధించినవాటినే దాదాపుగా ప్రభువు ఉపమానాలుగా ఉపయోగించారు. కొన్నిసార్లు – దయ్యములు (లూకా 11:24–26) లేక మృతులస్థితి (లూకా 16:19–31) వంటి ఎక్కువగా తెలియబడని వాటిని ఆయన ఉపయోగించారు – అయితే ఉపమానాలలో దేనిని "కట్టుకథలుగా" భావించనవసరం లేదు. అవన్నీ వాస్తవంపై ఆధారపడినవే. [15]ఎవరికంటెనైనా బోధించే మనమే అధిక దోషులమైయుండవచ్చు. [16]"క్రీస్తు జీవితం, భాగం 1లోని" "పరలోక రాజ్యము" అనే వ్యాసాన్ని పేజీ 180ని చూడు. [17]John Franklin Carter, *A Layman's Harmony of the Gospels* (Nashville: Broadman Press, 1961), 89. [18]"ఉపమానాలను గూర్చిన ఉపమానమని" ఒకడు దీనిని పిలిచాడు. [19]"త్రోవ ప్రక్కన" (లూకా 8:5) అని తెలుగులో ఉపయోగించబడింది. నేను నా ప్రసంగంలో ఆ పద ప్రయోగాన్నే చేస్తాను. [20]ఉపమానంలో నొక్కి చెప్పింది "నేల"యేగాని విత్తువాడు కాడు గనుక "నేల లను" గూర్చిన ఉపమానమని కొందరు దీన్ని సూచించారు. అయినా, "... విత్తువాని గూర్చిన ... ఉపమానమును వినుడి" (మత్తయి 13:18) అని ప్రభువు పలికినందున, మనం దాన్ని ఉపయోగిస్తున్నాం.

[21]విత్తువాని ఉపమానాన్ని గూర్చిన వివరణ వెంటనే వచ్చినప్పటికి, జన సమూహంతో ఉపమానాల బోధ ముగించిన తరువాత, అయనయు, ఆయన శిష్యులును వేరుగా వచ్చిన తరువాత – విత్తువాని గూర్చినట్టియు, గురుగులను గూర్చినట్టియు ఉపమాన భావాలను – వారికి మాత్రమే ఉద్దేశింపబడిన మరికొన్ని ఉపమానాలను క్రీస్తు వాటితో చేర్చియుండవచ్చు. [22](విత్తువాని గూర్చినట్టియు గురుగులను గూర్చినట్టియు) రెండు ఉపమానాలు వివరణలతో పాటు రికార్డు బైబిల్లో చేయబడినప్పటికి, "ఒంటరిగా ఉన్నప్పుడు తన శిష్యులకు అన్నిటిని విశదపరచెను" అని మార్కు 4:34 తెలియజేస్తోంది. [23]"విత్తనం దానంతటికదే యెదుగుట" అని ఈ ఉపమానం కొన్ని సార్లు పిలువబడింది. [24]నాటి – కోతకోసే కాలానికి మధ్యలో ఎక్కువ ధాన్యపు బేలు సాగు చేయబడవు. వాటికి నీళ్లు పెట్టవచ్చు, ఎరువు వేయవచ్చు, గాని ఆ మధ్య సాగుచేయ చూస్తే, మొక్కలు పెల్లగింపబడతాయి. [25]"tares" : "Or *darnel*, గోధుమను పోలిక ఉన్న కలుపు మొక్క" అని NASB మార్జిన్‌లో ఉంది. [26]తక్కినది దరికి లాగిన వలను గూర్చిన ఉపమానం. [27]McGarvey and Pendleton, 339. [28]Carter, 132. [29]అనేక జతల ఉపమానాలు కలిసి అతుకుతాయి. అలాటి వాటిలో యిది ఒకటి. [30]ఆవగింజ "విత్తనములన్నిటిలో చిన్నదే" అనేది ఆ సమయానికి, స్థలానికి వర్తిస్తుంది. తక్కిన స్థలములన్నిటికి అది వర్తింపజేయనవసరం లేదు.

[31]మరల ఆ కాలంలో ఆ స్థలంలో ఎదిగిన ఆవపు చెట్టును గూర్చి ఆలోచించు. మనిషి గుర్రం మీద కూర్చుంటే ఎంత ఎత్తో ఆవపు చెట్టు అంత ఎత్తుగా యెదిగాయని J. W. Roberts తన క్లాసులో చెప్పాడు. [32]నేటి దినాలలో సిద్ధపరచిన రొట్టె, రొట్టె చేయు యంత్రాలను కొనవచ్చును. [33]క్రొత్త నిబంధనలో పిండి చెడును సూచించడానికి కూడా ఉదహరించబడింది (మత్తయి 16:6; 1 కొరింథీ. 5:6–8 గలతీ. 5:9). మంచియైనా, చెడ్డయైనా వ్యాపించే స్వభావాన్ని పులిపిండి సూచిస్తుంది. [34]కొందరు సువార్త "నిధి"ని ఎలా కనుగొన్నారో ఉదహరింపవచ్చు. [35]ఈ రెండు ఉపమానాలమీద – "తనకు కలిగిన దంతయు" అనే ట్రూత్ ఫర్ టుడే ఆంగ్లంలో ఆగష్టు 1994లో చూడు. ఆ ప్రసంగం విలువను చెల్లించుటకైన మనస్సు ఉండాలన్న అవసరమును గూర్చి నొక్కి చెప్పుతుంది.